# కనువిప్పు

వేదుల సీత



సుజాతా! అబ్బ, నీవద్దనుంచి ఎన్ని రోజులకి వచ్చింది జాబు. నీ ఉత్తరాన్ని చూసి నేనెంత సంతోషపడ్డానో తెలుసా సుజాత. మండు వేసవిలో మంచిగంధమంత చల్లగా, ఎడారిలో పయనించే వారిమీద వాన చినుకులు పడినంత సంతోషంగా, సంధ్యాకాంతుల సూర్యుణ్ణి చూసినంత ఆనందం యింకా ఏమేమో స్ఫురించాయి, ఆ వుత్తరంలోని ముత్యాలసరాలను గురించి యింకా యింకా వర్ణించాలనే వుంది. కాని నేను కవయిత్రిని. రచయిత్రిని కానే. అందుకే అంతటితో అది వదిలేస్తాను. సుజాత, మన పెళ్ళికాని క్రితం జ్ఞాపకంవుందా? ఎన్నెన్ని సుందర సౌధాలను నిర్మించుకున్నాం? ఎన్ని ఆశాకుసుమాలు మాల అల్లుకున్నాం. ఊహ కందని బంగారు కలలలో కరిగిపోయాం. మొదటి నుంచి అన్ని ఆశలు, ఆశయాలు పెట్టుకున్నవారి కోరికలు తీరడం ఎంతో అదృష్టవంతులకు గాని అందుబాటులో వుండవు. నీకు గుర్తుందా సుజీ, మనం స్కూలుకు వెళ్ళేదార్లో ఒక చెట్టుక్రింద జ్యోతిష్కుడు కూర్చునేవాడు. మనకి కూడా చెయ్యి చూపించుకోవాలని కోరిక కలిగింది. కాని పైస లుండాలి. ఎలా? అప్పుడు ఏంచేశాం? మన అమ్మ నాన్నలు దగ్గర కొనుక్కునేందుకు పైసలు అడిగే వాళ్ళం వాళ్ళు యిచ్చిన మూడు పైసలు బిళ్ళ లేక రెండుపైసల బిళ్ళపెట్టి బొటుబెల్‌లో వేయించిన శెనగపప్పు, బెల్లం కొనుక్కు తినేవాళ్ళం. ఔనా, కాని మన అదృష్టాన్ని అంచనా వేసుకోవాలని కోర్కె జనించిన రోజునుంచి, నాల్గు రోజులపాటు నోటికి తాళంవేసి. పైసలన్నీ జమచేసి అవి పట్టుకుని సాధువగ్గరకు వెళ్ళాం.డబ్బులు పోతే పోయాయిగాని సాధు చెప్పింది అక్షరాల నిజమైంది యీ రోజు. చదువు, గౌరవం, హోదా వున్నభర్త వస్తాడుఅన్నాడు. ఇంద్రభవనంలాంటి ఇంట్లో ఉంటూ, కార్లో షికార్లు కొడతారు అన్నాడా సాధు. మన యిద్దరం ప్రాణస్నేహితులం. అదే విధంగా అదృష్టంగూడ మనల్ని సమంగానే వరించింది. నీకు ఆఫీసరు భర్తయ్యాడు.నాకు ఎం.ఏ.ప్యాసైన లెక్చరరు భర్త దొరికాడు. మన జీవితాలు వడ్డించిన విస్తరులాంటివి. కోరినభర్త దొరికినందుకు అతని సన్నిధిలో స్వర్గం అనుభవించాలి. ఔనా సుజాత. కానినేను ఆ త్రిలోక స్వర్గాన్ని అందుకోలేకపోతున్నాను. ఈ విశాల విశ్వంలో ఎన్నోకోట్లమంది వున్నారు. అందులో కొందరే అదృష్టవంతులు. వాళ్ళను చూసి దురదృష్టవంతు లేమనుకుంటారో తెలుసా? వాళ్ళకేం అన్నిసదుపాయాలు ఉన్నాయి. పగలు రాత్రి తెలియకుండా, పైలా పచ్చీసుగా తిరుగుతూ, ఖీమత్ కార్లలోను, డన్లప్ పరుపులున్నపట్టె మంచాలపైన పవళించి అమరత్వాన్ని అనుభవిస్తారనుకుంటారు, అలాంటి అదృష్టవంతులకే ఆవేదన అధికంగా వుంటుంది. అన్ని సదుపాయాలు ఉండి కూడా, యీ పూర్ణ అసంపూర్తి వాక్యాలేమిటని ముప్పిరిగొన్న ఆశ్చర్యంలో మునిగావా సుజాతా? ఆ, అన్నట్లు సుజీ. మా వారు శ్రీకాంత్ గురించి చెడ్డగా మాత్రం ఊహించకు.

ఆయన చాలా మంచివారు. అభం, శుభం తెలియని అమాయకులు. నన్ను కంటికి రెప్పలా కాపాడుకునే కరుణామయులు. కాని నేనే ఆయన కంటిలోని నలకలా తీనేస్తూ ఉంటాను. నాలో ఏదో నిరాశ,నిస్పృహాయత,నిర్లిప్తత, ఏదో పోగొట్టుకున్నాననే తపన,మనసు ఎప్పుడూ ప్రశాంతతగావుండదు. ఏదో తప్పుచేశాననే భయం గుండెలను పీడిస్తోంది. ఆవేదనతో ఆక్రోశించిన నా హృదయం అగ్నిలో దహించి పోతోంది. ఒక నిప్పులాంటి నిజం నా గుండెలను చెదలా దొలిచేస్తోంది. ఈ గుండెలలోని బరువు యిక భరించలేను సుజాతా! అందుకే నీకు చెప్పి నా మనస్తాపం కొంతేనా మాన్పుకుంటాను. చెప్పాలంటే యిక్కడ అమ్మ, నాన్న, ఆత్మబంధువులంతా వున్నారు. ఉహూ, వారితో చెప్పడం నాకు యిష్టంలేదు. ఏ విషయమేనా బంధువులతో చెప్పినంత అవివేకం మరొకటిలేదు. నా మనస్తాపాన్ని తీర్చి సానుభూతి చూపే దయామయులు కావాలి. అలాంటి వ్యక్తి నా కెవ్వరూ లేరు నీవు తప్ప. ఈ విషయాలతోనే కాలయాపన జరుగుతోంది. అసలు విషయానికి వస్తా. నా పద్దెనిమిదేళ్ళ జీవితంలో మరో పుటలా కొత్త కాపరానికి నాంది రోజు అది. నన్ను ఆయన వెంట తీసుకెళ్ళారు. ఆ భవనంలోకి అడుగుపెట్టగానే కంటబడిన దృశ్యం నన్ను కదిలించి వేసింది. ఏడాదినిండిన పాప, బొమ్మలు ముందు వేసుకుని ఆడుకొంటోంది. అక్కడ నివసించేవారం మే మిద్దరమే. అత్తమామ లందరూ పల్లెటూరులో వున్నారు. మరి, మరీ పాప ఎవరు? ఏ పనిమనిషి పిల్లో కావచ్చు ననుకుందామనుకున్నా. అలాలేదు పాప, చాలా అందంగా వుంది. అమాయకమైన ముఖం. పచ్చ దబ్బపండులా బొద్దుగా రబ్బరుబొమ్మలా వుంది. వంకీలు తిరిగిన ముంగురులు పాప ముఖంమీద పారాడుతున్నాయి. ఇలాంటి పాపను కన్న తల్లితండ్రులు ఎంత అదృష్టవంతులో అనుకోకమానరు, ఎవరేనా, నేను గుమ్మంలోనే వున్నాను. అయన ముందు కెళ్ళి పాపను ఎత్తుకొని నవ్వుతూ నా కందివ్వబోయారు, మలిచిన శిలలావున్నా నాలో చైతన్యం కలిగింది. కాని పాపను తీసుకోలేదు. పూర్ణా పాప ముద్దు రావటంలే? అన్నారాయన. పాపకేం చిదిమితే పాలు కారేలావుంది. ఎవరీపాప అన్నాను. నా మాటతో నవ్వుతూ వున్న ఆయన ముఖంలో విషాదం ప్రస్ఫుటమైనది. పూర్ణా ఇప్పుడా విషయం అడగకు. ప్రస్తుతానికి పాప మనపాపే అంతే. అంతకంటె నేనేం చెప్పలేను. పాపతో లోపలకు వెళ్ళిపోయారు. భగవాన్ ఏమిటీ పరీక్ష? పాప విషయం అడగగానే ఆయనలో యింత నిర్లిప్తత ద్యోతకమవడానికి కారణం. ఇందులో ఏదో

మోసం వుంది. అంతే. ఆపై ఆలోచించలేక పోయాను. మొదటిసారిగా నాలో అనుమాన బీజం మొలకెత్తింది ఆ రోజే. కాలచక్రం క్రింద నలిగిపోతున్నాయి రోజులు. ఆయనతో చనువుగా సంచరించలేక పోతున్నా. సంతోషంగా మాట్లాడవచ్చిన ఆయన ఆనందాన్ని నిలువునా నాశనం చేసేదాన్ని. పైపెచ్చు పాప విషయంలో నేనేనాడు జోక్యం చేసుకోలేదు అన్నీ ఆయనే చూసుకునేవాడు. నేను ఏదో ఒంటరిదాన్ని ఐనట్లు, అంతాకలసి నన్ను నట్టేట్లో ముంచినట్లు ఫీలయ్యేదాన్ని. ఛీ, ఏ సరదాలు లేకుండా ఎన్నిరోజులు యిలా జీవచ్ఛవంలా బ్రతకాలి అనుకునేదాన్ని. పెళ్ళికాని క్రితం చైతన్య స్రవంతిలా వుండే నేను పూర్తి జడపదార్థంలా మారాను మనస్సెప్పుడు వంటరితనాన్నే కోరేది. ఆలోచనలతో బుర్ర వేడెక్కిపోయేది. ఆలోచనలను అవతలనెట్టి, ఎవరితో నేనా మాట్లాడదామంటే చిరాకు. ఆ సమయంలో నువ్వు గుర్తువచ్చేదానివి సుజాత. మనిద్దరం కబుర్లలో పడ్డామంటే కాలాన్ని మరచిపోయే వాళ్ళం గుర్తుందా. కడలి కెరటాలలా దొర్లిపోయే ఆ మాటలు ఏమిటో జ్ఞాపకంలేవు. కాని ఆనాటి స్మృతులు మాత్రం మిగిలాయి అంతే.

నాలో ఆనాటి చిలిపితనం లేదంటే ఆశ్చర్యపోతున్నావా? సుజీ నువ్వేకాదు నన్ను నేనే నమ్మలేకపోతున్నా. సరే, అది అటుంచు. ఒకనాడు ఆయన యింట్లోలేరు. పోస్టుమేన్ ఒక కవరిచ్చి పోయాడు. కవరుమీద ఆయన చిరునామావుంది. నైడునగల ఎడ్రసు చూశాను. ఏదో ట్రైనింగ్‌స్కూలు నుంచి, వ్రాసినావిడ ఎవరో అపర్ణట. ఈ అపర్ణ ఎవరు? నాకు తెలిసినంతవరకు, అటు తరపు యిటు తరపు యిలాంటి పేరుగల అపర్ణలు. అప్పన్నలు లేరే? లోపల చదివితే అంతా తెలుస్తుందని కవరు చింపాను. ఇక్కడొక మనవి. సుజా, ఎంత అంతరంగికులైనా, ఆప్తమిత్రులైనా, ఆత్మబంధువులైనా కనీసం భర్త అయినా, వారి డైరీలు, ఉత్తరాలు చదవకూడదని అలాంటివనులు చదువుకున్నవారు, సభ్యత సంస్కారంవున్నవారు చేసే పనులుకావని తెలుసు. కాని అప్పుడు నేనున్నపనిధిలో యే స్త్రీ ఐనా, నేచురల్‌గా ఆలోచించే విచక్షతా జ్ఞానాన్ని కోల్పోవడంలో అబ్బురంలేదేమో! ఉత్తరంలోని సారాంశమంతా యిక్కడ అనవసరం. కొన్ని ముఖ్యమైన విషయాలు వ్రాస్తాను.

"అపర్ణ" అనే ఆమె మా వారికి చెల్లెలుట. గాలికి కొట్టుకుపోయే పుల్లి విస్తరాకులాంటి మమ్మల్ని చేరదీసి, మా భవిష్యత్తులో బాట నిర్మించావు. పాపకు పేరు మాత్రము తల్లిని నేను. తల్లిగా నా బాధ్యత యేం నిర్మించాను నా పాపకి. తండ్రి ఎలాగూ లేరు. వున్న తల్లికి గూడ దూరమయింది ఐనా బెంగలేదులే అన్నయ్యా. వదినా నువ్వు పాపను కంటికి రెప్పలా కాపాడుతావులే అను నమ్మకం వుంది. యింకెంత. మరొక్కయేడాది కళ్ళుమూసుకుంటే, ఈ నా టీచరు ట్రైనింగు పూర్తి అవుతుంది. బ్రతికి వున్నంతకాలం నీ మంచితనాన్ని, మమకారాన్ని తలుచుకుని జీవిస్తాం. అన్నయ్యా, మరో విషయం. నీవు పంపిన మీ పెళ్ళి ఫొటో చూశాను. వదిన చాలా బాగుంది. ఫోటో చూసినదగ్గర్నించి వదినను, పాపను చూడాలని నా మనసు తహ తహ లాడుతోంది. ఇరవైరెండో తారీఖున వస్తున్నా. వీలుంటే స్టేషనుకి రా అన్నయ్యా .. యిట్లు, అభాగ్యురాలు. అపర్ణ.

ఉత్తరం చదివిన నా హృదయం ఉడికిపోయింది. సుజా, ఆమె అభాగ్యురాలుట ఎందుకై వుంది? అన్నట, అన్న యిప్పుడు అందరికీ, యిదొక ఫాషన్ ఐనది. చేసేవెధవపను చేస్తూ పైకి అన్నా చెల్లెళ్ళంటూ నాటకం ఏ కాలేజీలోనో ప్రేమించుకునివుంటారు. దానికి ప్రతిఫలం యీ పిల్ల పుట్టి వుంటుంది. నీ దారి నీవు చూసుకోమని యీ శ్రీకాంత్‌గారు ఆదేశించి వుంటాడు. కాదు నేను నిర్భాగ్యురాలిని, దిక్కుమాలిన దాన్ని, దీనురాలిని నన్ను దగాచేయకండి అని అపర్ణగారు అర్థించి వుంటుంది. ఈయనగారు సరే ఐతే కాని పూర్వ పరిచయాన్ని మరచిపోయి, అన్నాచెల్లెళ్ళుగా ఉందాం అంటారు. వాళ్ళిద్దరిమధ్య ఎలాంటి సంబంధం లేకపోతే, పాపను ప్రాణంకంటె ఎక్కు

---

ఒక పెద్దమనిషి షాపుకెళ్ళి ఆ షాపుయజమానిని ఇలా ప్రశ్నించాడు.

"అన్నీ ఉన్న మనిషికి మీదగ్గర ప్రత్యేకంగా ఏం దొరుకుతయ్?"

"అసూయ: అసూయతప్ప మరేమీ దొరకదు" ఆ షాపుయజమాని రపీమని సమాధానం ఇచ్చాడు.

— డి. కృష్ణమోహన్

---


వగా చూసుకుంటారా? ఔను తనరక్తంతో పుట్టిన పిల్ల మరి. ఆయన వద్దనుకుంటే మాత్రం తెగే బంధమా అది. ఈ విధంగా వచ్చాయి నా ఆలోచనలు. మానవత్వం నశించిన వాళ్ళకి అంతకంటె మంచి ఆలోచనలు రావని యిప్పుడనిపిస్తున్నది.

ఆయన యింటికి వచ్చాక ఉత్తరం చదువుకున్నారు 'అపర్ణ వస్తుందిట!' అన్నారు నన్ను ఉద్దేశించి. 'ఎవరా అపర్ణ?' నిర్లక్ష్యంగా అడిగాను. 'పాప తల్లి' అన్నారు. జుగుప్సతో ఆయన కేసి చూశాను. కాని అయన వదనంలో ఎలాంటి భావాలు గోచరించలేదు. ఈమాట నిజం అన్నట్లు వున్నాయి ఆయన కళ్ళు. ఏమో మనిషి మనసులో వున్న మాలిన్యం పైకి ఎలా తెలుస్తుంది: అందులో అమాయకులుగా వుండే మగవాళ్ళను అసలే నమ్మకూడదు అనుకున్నాను. 'పాపకి తల్లేగాని, మీ కేమీ కాదా' అన్నాను. నామాటతో ఆయన తృళ్ళిపడి, భుజాలు తడుముకుని బుసకొట్టిన త్రాచులా లేస్తారనుకున్నా. ఊ...హూ అట్లాంటిదేమీ జరుగలేదు. ఎంతో వోర్మితో. శాంతం నీ ఉద్దేశ్యం అన్నారు. నాకు ఉద్దేశ్యం, వ్యక్తిత్వం వుందని తెలుసుకున్ననాడు మీరసలు యిట్లాంటి ఘోరకృత్యాలు చేసేవారే కాదు. నా మాటకి ఆయన నా భుజాలమీద చేతులు వేసి పూర్ణా, నేను చేసిన తప్పేమిటి? మనసులో పెట్టుకు మధనపడేకంటే, విడమర్చి చెప్పు. తెలియక పొరపాటు చేసుంటే. సరిదిద్దుకుంటా అన్నారు. వదలండి, మీ మాటలతో నన్ను మచ్చిక చేసుకోవా లనుకోవడం నిష్ప్రయోజనం. మీ తప్పుల్ని ఎత్తి చూపడానికి, అనుమానించడానికి, ఆదేశించడానికి నే నెవర్ని? ఐనా, నా మెడలో తాళికట్టిన భర్తమీద అధికారం కొంతేనా వుంటుందిగా? చెప్పండి. మీరు యే పాపం ఎరక్కపోతే ఆ పాపను యెందుకంత ప్రేమాదరణలతో చూస్తారు? యే అనాధో అని సరిపెట్టుకుందామన్నా అట్లాంటి అనాధలు యీ ప్రపంచంలో కోటానుకోట్లు ఉన్నారు. ఏ పరిధిలో వుంచవలసిన మనిషిని ఆ పరిధిలో వుంచాలి. గాలికి రాలిపోయే ఎండు ఆకుల లాంటి వ్యక్తులను నెత్తికెక్కించుకుని మనతో సమంగా చూడవలసిన అవసరమేముంది? పోనీ, మీరు దయామయులు. దానకర్ణులు అనుకుందాం.

ఏ ముష్టిదానికో ముద్దపడేసినట్లు, వేళకింత తిండి పడేస్తే చాలదా. స్వంత బిడ్డకంటే ఎక్కువగా ఆదరించి. మీ కంచంలో అన్నం కలిపి నోటికి తినిపించి, కారులో పక్కనకూర్చొబెట్టుకొని షికార్లు తిప్పుతున్నారు. ఎంత అమాయకుడైనా తన 'టాలెంట్ నాశనంచేసే యిలాంటి పనులు చేస్తాడా? ఒక్క నిమిషం ఆగాను. ఆయన యేమంటారోనని గంభీరంగా పలికింది ఆయన కంఠం. పూర్ణా ఒక్కసారి యీ పసిదాని ముఖంలోకి చూడు. దాని ముఖంలో మాయా, మర్మం కనబడిందా? అయినా పసివాళ్లకు ఆస్తులు అంతస్తులూ అంటే ఏమిటో తెలియదు. వాళ్ళు దైవ స్వరూపులు. ధనగర్వంతో స్వార్థంతో లేనిపోని అనుమానాలతో మనం నిర్మించుకున్న అంతస్థులివి. పెద్దవాళ్ళకూడా అందరూ ఒక్కలా వుండరు పూర్ణా. అపర్ణను చూస్తే నీవే చెపుతావు. ఆమెకు నిజంగా చెయ్యెత్తి దణ్ణం పెట్టచ్చు. నిండా యిరవై యేళ్ళైనా లేని అపర్ణ, పసుపు కుంకాలకు దూరమైనది. అదే ఆమె చేసినపాపం. చివరిసారిగా నాదోమాట పూర్ణ. నీ హృదయం మంచి ముత్యం లాంటిది. కాని, శుద్ధ స్ఫటికంలాంటి ఆ ముత్యాన్ని నీ అనుమానమనే మాలిన్యంతో మరుగు పరుస్తూ నిన్ను నీవే మోసం చేసుకుంటున్నావు అని ఆయన వెళ్ళిపోయారు.

క్షణంసేపు స్తంభించాను. ఏమిటి? నన్ను నేను మోసం చేసుకుంటున్నానా? నన్ను నేను దగా చేసుకుంటున్నానా? నన్ను నేను నమ్మలేక నాశనమై పోతున్నానా? లేదు. నేను వివేకంతోనే సంచరిస్తున్నా. మనిషిగానే మసులుతున్నాను, కాని నా భర్తను వలలో వేసుకున్న అపర్ణ 'ఆ రాక్షసే నన్ను నట్టేట్లో ముంచ జూస్తున్నది' రానీ, దానినే అడుగుతాను. అపర్ణను గురించి ఆ రీతిగా నిర్ణయించేను సుజాతా. అ మరో విషయం సుజా. మా వారెదురుగా మాత్రం అపర్ణతో నాన్ని హిత్యంగా వుండాలనుకున్నాను. ఈ లోగా పాపను కూడా మచ్చిక చేసుకున్నాను. పసివాళ్ళకేమి తెలుసు. పెడితే వస్తారు, కొడితే పోతారు. ఆరోజు అపర్ణ వచ్చేరోజు. స్టేషనుకు పాప, ఆయన కారులో వెళ్ళారు. అలా వెడుతున్న ఆయనను

## పంజరంలో పక్షులు



ఫొటో : ఆర్. రంగారావు.

చూస్తే నాలో కక్ష. కావేషం. ద్వేషం, పగ బుసలు కొట్టాయి. మనుషులు దూరంగా వుంటే మమతాను రాగాలు మరింత పెనవేసుకుంటాయి. అందుకే ఆ అపర్ణాదేవి కోసం ఎదురు వెళ్ళారనుకున్న వుత్తుంగ తరంగాలు ఉవ్వెత్తున లేచిపడే నాఆలోచన అలా సాగుతూ వుండగానే, కారు హారను విన బడింది. ముందు మా వారు పాప దిగేరు. తరువాత స్త్రీ. అదే అపర్ణ. ఆమెను చూడగానే నన్ను మైమరిచినఆనందం చుట్టుకుంది,స్త్రీకుస్త్రీమీదే మోహం కలిగే అంత సుందర విగ్రహం ఆమెది పిడికెడు నడుముతో నాజూకుగావుంది. పచ్చని శరీరచ్ఛాయ. తామరతూడులలాంటి చేతులు. ఒక చేతికి రిష్టువాచి రెండోచేతికి ఒకే ఒక బంగారు గాజు. వెంకటగిరి జరీఫేడు వైటుచీర, రెడ్ జాకెట్టు ఆమె అందానికి అతికినట్లువున్నాయి. సంపంగి లాంటిముక్కు కాటిక లేకపోయినా కాంతిని విర జిమ్మే కళ్ళు. తేనెరంగులో అధరాలు, బుల్లినోరు. బొట్టులేని విశాలమైన ఫాలభాగం. నుదుటిమీద చిందర వందరగా పారాడే రేగిన ముంగురులు, శిరోజాలను సిగచుట్టుకుంది. వాలుజడైతే ఆమె అందాన్ని మరింత యినుమడింప జేసేది. అపర్ణను ఎవరేనా చూసినా బొట్టు పెట్టుకోవడం మర్చిందను కుంటాడు తప్ప,వైధవ్యంగల స్త్రీ అని అనుకోరు.

నమస్కారం వదినగారు అన్నాకోమల కంఠ స్వరంతో, చైతన్యంలేని శిలావిగ్రహంలా వున్న నేను అచేతనంగా చేతులు జోడించా కాని,అతిధిని లోపలకు ఆహ్వానించాలనే ధ్యాసేలేదు. మాటలు మరచిన మనిషినే అయ్యాను, నేనంత మంత్ర ముగ్ధులా మారడానికి కారణం అపర్ణ సౌందర్యమే. దీపం పురుగులను ఆకర్షించినట్లు ఆమె అందం నన్ను అయస్కాంతంలా ఆకర్షిస్తోంది. అపర్ణ అందంతో నన్ను పోల్చుకుంటే ఆమె కాలి గోటికి కూడా సరితూగనేమో అనిపించింది. స్థబ్దతగా నిల బడ్డ నన్ను చూసి అపర్ణ నవ్వుతూ అదేమిటి వదినా, అట్లా నిలబడ్డారు. నన్ను గుర్తుపట్టలేదా? ఓ. సారీ, మీ పెళ్ళికి నేను రాలేదుగా చూడ్డానికి. మిమ్మల్ని మాత్రం ఫొటోలో చూశాను గనుక గుర్తు పట్టేను. మరి నా గురించి అన్నయ్య చెప్పి వుండాలే అంది. ఆయనకేసి చూస్తే ఆయన నవ్వి వూరుకున్నారు నా మందమతిని తిట్టుకుని అపర్ణను లోపలకు తీసుకెళ్ళి స్నానానికి నీళ్ళతోడి. ఆమెకు కావలసిన సదుపాయాలు చేశాను.కాని సుజీఅపర్ణకు నేనేం చేసినా మాట్లాడినా మనస్ఫూర్తిగా మాత్రం కాదు. నా గుండెలలో పేరుకున్న విషాన్ని కక్కేసే ముందు ఆడే నాటకం అది. ఆయన కాలేజీకి వెళ్ళిపోయారు. ఇక అపర్ణ, నేను, పాప ఉన్నాం. హాల్లో సోఫాలలో అపర్ణ. నేను కూర్చున్నాం. అపర్ణ దగ్గర పాపకు అంత చనువు లేనందువల్ల తన మావాన్న తాను ఆడుకుంటోంది. కొద్ది క్షణాలు నిశ్శబ్దం. తర్వాత అపర్ణ ప్రారంభించింది నా కేసి తిరిగి. వదినా మీరు అన్నయ్య. పాప యందు. కనబరిచే ఉదారస్వభావానికి ఎంతేనా కృతజ్ఞురాలను. అన్నయ్య నిజంగా మా పాలిట దేవుడి లాంటివాడు. అతని మంచితనాన్ని మాట లతో పొగడటం సాధ్యంకాదు, దేశంలో ఎంతో మంది ప్రాణమిత్రులు, ఆప్తమిత్రు లుంటారు. కాని అన్నయ్య తన ఆ ప్రాణస్నేహితుడికి చేసిన 'ప్రామిస్' నిలబెట్టుకున్నాడు. ఏ స్నేహితుడు తన స్నేహితుడికి చెయ్యని మహోపకారాన్ని అన్నయ్య ఒక్కడే చేశాడు. అపర్ణ అలా పొడిపొడిగా ఏవో చెబుతోంది. నాకా మాటలు వినాలనే ధ్యాస లేదు. నన్ను కలచివేస్తున్నది ఒక్క విషయం. నాలో రగులుతున్న అగ్నిపర్వతం పగులకుండా ఆడీ గెయ్యాలా విషయం. నాలో ఆవేశం అధికమైనది. అపర్ణగారూ అన్నాను. నా కంఠం నాకే కొత్తగా ఉంది. ఏమిటన్నట్లు చూసింది ఆమె. అపర్ణ గారు,నిజం చెప్పండి ఐనా మీరు చెప్పినా చెప్పక పోయినా నా కంతా తెలుసు, ఆయనకు మీకు గల సంబంధమేమిటి? నా మాటకు నవ్వింది అపర్ణ గంభీరంగా. పూర్ణగారు మీరు చదువైతే చదివారు గాని. కాని, చదివినవారు మాట్లాడవలసిన మాటలు గావు యివి. స్త్రీని స్త్రీ గౌరవించలేని మనదేశం ఎంత దిగజారి పోయిందో యిప్పుడు తెలుసుకున్నా. యి మీవారికి, నాకు మధ్య సంబంధం ఏమిటని అడి గారు. ఆ మాటలోనే తెలుస్తుంది మీరెంత అవి వేకులో, నన్నెంత నీచంగా అనుమానించారో తెలుస్తూనేవుంది. ఐనా చెప్పటం నా విధి. మీవారు, మావారు ప్రాణస్నేహితులు. అప్పుడు పాపకు మూడోనెల. సరిగ్గా ఆ రోజులలోనే ఆయ నకు విషజ్వరం వచ్చింది చివరకా జ్వరం ఆయ నను పీల్చి పిప్పిచేసి ప్రాణాలను తీసుకుపోయి టైములో నాకోసం, పాపకోసం ఆయన అలమ టించారు. ఏమైపోతామో అనే బెంగ ఆయన కళ్ళల్లో ప్రస్ఫుటమైనది. ఆ టైములో ఆయన దగ్గర వున్నవాళ్ళం నేను. శ్రీకాంత్ అన్నయ్యే అంతర్గత మిత్రుడైన అన్నయ్య ఆయన ఆవే

నను చూస్తూ వూరుకోలేక, మావారి చేతిలో చెయ్యివేసి ఈ రోజునుంచి అపర్ణని నా చెల్లెలు కంటె ఎక్కువగా చూసుకుంటానన్నాడు. మావారు ఆ మాటలు విని తృప్తిగా కళ్లుమూశారు. జీవితంలో ఏం తప్పు చేశానో, పసుపు, కుంకాలకు దూరమైన నా బ్రతుకులో అంధకారం గోచరించింది. ఎప్పుడూ పాపని దగ్గర పెట్టుకుని ఆయనను తలుచుకుంటూ కన్నీళ్ళతో శూన్యంలోకి చూస్తూ కాలం గడిపే దాన్ని. నా బాధ అన్నయ్య చూడలేకనో, లేక నా జీవితానికి ఒక బాట నిర్మించాలనో, పాపను తనదగ్గర పెట్టుకుంటానని, నన్ను సెకండరీ గ్రేడు టీచరు ట్రైనింగులో చేరమన్నాడు అంది అపర్ణ.

కాని సుజాతా, అపర్ణ చెప్పింది నిజం కాదను కున్నాను. ఆమె హృదయాన్ని ఎలాగైనా తూట్లు చెయ్యాలి, నా మాటలతో, ఈ యింటికీ అపర్ణకీ ఉన్న సంబంధం తెంచెయ్యాలి. అదే నా నిర్ణయం. 'అపర్ణా నిజం చెప్పు. నీవూ, ఆయనా ప్రేమించు కోలేదా? మీ ప్రేమకు ప్రతిఫలంగా యీ పాప పుట్టలే? పోనీ గతాన్ని మరచిపో. యికముందేనా నా వన్నెనిసంసారంలో నిప్పులు పొయ్యకు. ఆయన నిజస్వరూపం తెలియక వివాహం చేసుకున్నాను. నాకు యిప్పుడున్న సుఖాన్నికూడా లేకుండా చేసి, ఆయనను నానుండి దూరం చెయ్యకు. ఒక స్త్రీగా నాకా వుపకారం చెయ్యమని ప్రార్థిస్తున్నాను. ప్లీజ్ కాదనకు. అంతగా నీకు కావాలంటే, యీ డబ్బు తీసుకుని ఎక్కడికేనా వెళ్ళిపో.' ఆమె సమాధానం కోసం ఆగేను. ఆమె కళ్ళలో లీలగా నీళ్ళు తిర గడం గ్రహించాను.

అపర్ణ అంది 'పూర్ణా! నీ పాపం యెరుగని మనుషులను డబ్బుతో కొనడం కష్టం. అలాంటి వారి హృదయం మాటలతో పగులకొట్టడం చాల తేలిక. యిప్పుడు నీవన్న మాటలు నా గుండెకు ఈటెల్లా నాటుకున్నాయి. కాని పూర్ణా, నీ వేదో తెలివిగా ప్రవర్తిస్తున్నా ననుకుంటున్నావు. సరిగ్గా మేఘాలుకూడా నీలాగేఅనుకుంటాయి. సర్వమానవ కోటినీ, మేల్కొలిపే సూర్యకిరణాలను మరుగు పరచాలని చూస్తాయి. అవి తాత్కాలికంగా మరుగు పరచగలిగినా, సూర్యుని గొప్పతనం ఎక్కడికి పోతుంది. మరు నిమిషంలోనే, తన కిరణాలను ప్రజ్వలింప చేస్తాడు. నన్ను మీరు అనుమానించి నంత మాత్రా., మాటలు అన్నంతలో, నేను పతి తను కాను. యికముందు కాలేను. కాని పూర్ణా, అనుమానం ఆత్మను దహించేస్తుంది. యుక్తాయుక్త విచక్షణా జ్ఞానాన్ని నశింపజేస్తుంది. మనస్సు మన పరిధినుండిదాటి దాని యిష్టం వచ్చినట్లు కుక్కలా సంచరిస్తుంది. అందుకే నీవు అనుమానం పిశాచం నుండి ఎంత త్వరగా బయట పడితే అంత మంచిది. అపర్ణ తన పెట్టె తెచ్చుకుంది. అయితే వెళుతున్నావా? పాపను తీసుకువెడతావా? అన్నాను. పాప, వుహూ. దాన్ని మీరే వుంచుకుని పెంచండి. ఆ సహాయం మాత్రం చెయ్యండి. అంతే చాలు అంది అపర్ణ. ఐతే నువ్వెక్కడికి వెడతావు అన్నాను. గుమ్మం దిగబోతున్న అపర్ణ విస్మయంగా చూసి ఎక్కడకు వెడుతున్నానో చెప్పాలా? ఎక్కడకెళ్ళినా, యేమైనా, మీ కంటికి మాత్రం మరెప్పుడూ కనిపించను. నా భయం పెట్టుకోకు- అస్తమయ సూర్యుని ఆఖరి కిర ణంలా, ఆ అసుర సంధ్యవేళ, అపర్ణ అంత ర్ధానమై వెళ్ళిపోయింది, ఎక్కడికో,

ఆయన వచ్చాక, అపర్ణ యేదని అడిగారు, చెప్పాను, ఏమని చెప్పానను కుంటున్నావు సుజీ, నిజం కాదు. అబద్ధం చెప్పాను. అపర్ణకు అర్జంటు పనుందని వెళ్ళిపోయింది అన్నాను, ప్రొద్దుటవచ్చిన మనిషికి సాయంత్రానికి అర్జంటుపని అంటే ఎవరు నమ్ముతారు. ఆయన నమ్మలేదు. నమ్మక చేసే దేముంది. మౌనంగా వూరుకున్నారు. అపర్ణ వెళ్ళిన నాల్గు రోజులకు, ఆ రోజు నేను యిప్పటికీ మరువ లేను, ఆయన తప్పతాగి యింటికి వచ్చారు. ఆయన్ని చూడ్డానికే భయంకరంగా వున్నారు. కళ్ళు అగ్నిగోళాలలా వున్నాయి. మనిషి కోపంతో వూగి పోతున్నట్లున్నారు. వస్తూనే పూర్ణా అన్నారు కర్కశంగా. ఆ కేకకు నా కాళ్ళక్రింద భూమి కదిలిపోయింది. మూలిగేవాడిమీద తాడిపండు పడ్డట్టు, గోరుచుట్టుమీద రోకలి పడ్డట్టు ఐనది. భగవాన్ అపర్ణగురించి యేమీ తెలియలేదు కదా అనుకున్నా. ఆయన ఎర్రటి కాగితమేదో విప్పి రాకు నామీదకు. అనుకున్నట్టే ఐనది. నేను ఏవిష యాన్ని గురించి భయపడ్డానో అదే. అపర్ణ చచ్చి పోయినట్లు టెలిగ్రాం కాగిత మది. అయ్యో అపర్ణ చచ్చిపోయిందా అన్నాను విస్మయంతో. ఆయన నవ్వాడు. ఆనవ్వుతో ఇల్లు అదిరిపోయింది. నవ్వు మామూలుగా లేదు. ఎంతోభయంకరంగా, క్రూరంగా జుగుప్స మిళితంచేసి నవ్వి "అవును, పూర్ణా, అపర్ణ ఎందుకు చచ్చిపోయిందో" అన్నారు. 'ఏమో నాకేం తెలుసు. అయినా నన్నడిగితే నాకు... నా కేంతెలు స్తుంది" అన్నాను తడబడే కరంతో. "గుడ్, వెరీ గుడ్. పూర్ణా నీకు తెలిసింపల్లా ఒక్కటే. నీ మాట లతో మనుషుల ప్రాణాలు తీయడం. అవునా పూర్ణా చెప్పు. అపర్ణను నీవేదో అనివుంటావు. లేకపోతే అంత త్వరగా ఆమె వెళ్ళిపోవడానికి కారణం? ఆమె హృదయం గులాబిలా అతి సుకుమారమైనది. సున్నితమైన ఆమె గుండెల్ని నీ మాటలతో పొడి చేవు - అందుకే అనురాగమయి అపర్ణ యీ లోకాన్ని విడిచిపోయింది.

పూర్ణా ఒక్కసారి ఆపనిదానిముఖంలోకిచూడు. జాలివేయటం లేదు. ఇంత చిన్న వయసులోనే ఆ పసిది యేం తప్పు చేసిందని, తలిదండ్రులకు కరువైనది? అపర్ణను చంపిన మహాపాపం క్షణ క్షణం నీ ఆత్మను దహించక మానదు." ఆయన శపించినట్లుగా అన్న ఆ చివరి మాటలు నిజంగానే నన్ను అశాంతికి గురిచేశాయి. నన్ను క్షమించగలి గేది అమరత్వంలోని అపర్ణ. ఇట్లు నీ స్నేహితు రాలు, అశాంతితో అలమటించే... పూర్ణ.

★

# ట్యూన్లు..... కార్టూన్లు

